# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 14 జనవరి, 2025 | పేజీలు : 06


## ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండల కేంద్రంలోని ప్రముఖ శైవక్షేత్రం మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు, భోగి పర్వదినం సందర్భంగా సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గం డ్ర సత్యనారాయణ రావు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్ రావు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్ర బెల్లి స్వర్ణ వరదరాజేశ్వరరావు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణికాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు అతిథులకు ఆలయ కమిటీ సభ్యులు, ఈవో అదంకి నాగేశ్వర్ రావు పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం చైర్మన్ రవీందర్ రావు ప్రజా ప్రతినిధులకు కండువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబురాలు




### ఘనంగా బోగి మంటలు
### పతంగులు ఎగరేస సంబురాలు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** సంక్రాంతి సంబురాలు మొదలయ్యాయి. సోమవారం బోగి పండగను జనగామ జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బోగి మంటలు వేసి ఆటలాడారు. ఉదయం మంచు రావడంతో బోగి మంటలు వేసి చలికాగారు. చిన్నారులు, యువకులు సంక్రాంతి సందర్భంగా పతంగులు ఎగరవేశారు. ఆడపడుచుకు పిండివంటలు చేస్తూ ఇంటిల్లిపాది అంబరాన్ని అంటే విధంగా సంబురాలు జరుపుకున్నారు. జనవరి మాసంలో వచ్చే కొత్త పండగ సంక్రాంతి కావడంతో ఆంధ్రా తరహాలో సంక్రాంతి జరుపుకుంటున్నారు. బోగి మంటలతో మొదలు కాగా సంక్రాంతి సందర్భంగా మంగళవారం మాంసం, మద్యంతో విందులు చేసుకోనున్నారు.



### పిండి వంటలతో బిజీబిజీ

సంక్రాంతి స్పెషల్ పిండి వంటలు. ఆడపడుచులు బోగి రోజు పిండివంటలతో బిజీగా గడిపారు. ఇక గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు బోగి పండగ నుండే పిండి వంటలు మొదలు పెడతారు. అయితే పిండి వంటల కోసం కిరాణ షాపుల వద్ద జనంగా అధిక సంఖ్యలో కనిపించారు. ఇదే క్రమంలో నూనెల ధరలు కూడా పెరిగాయి. వేరుశనగ నూనె కిలో 130 రూపాయలకు విక్రయిస్తుండగా సన్‌ఫ్లవర్ నూనెను కిలో 150 రూపాయలకు విక్రయిస్తున్నారు. ఇక అల్లంవెల్లుల్ని ధర ఆకాశాన్ని అంటుతుంది. అల్లం ధర కిలో 120 రూపాయలకు కాగా వెల్లుల్లి ధర మాత్రం కిలో 360 రూపాయలు ఉంది. ఇక గోదుమ, శనగపిండి ధరలు కూడా పెరిగాయి. నువ్వులు కిలో 200 రూపాయలు కాగా జిలుకరతో పాటు మసాల దినుసుల ధరలు సైతం పెరిగాయి. అయినా పిండివంటలు తప్పక పోవడంతో ఆర్థికంగా లేనివారు అప్పులు చేసి కొనుగోలు చేస్తుండగా ఆర్థికంగా ఉన్నవారు డబ్బులు లెక్కచేయకుండానే కొనుగోళ్లు చేశారు.

### పతంగులపై నిఘా

జనగామ పోలీసులు పతంగులపై నిఘా పెట్టారు. ఇటీవల చైనా మాంజాతో నలుగురికి గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో సిఐ దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వయించారు. చైనా మాంజీను స్వాధీనం చేసుకున్నారు. మూడు కేసులు నమోదు చేశారు. అయినా గుట్టు చప్పుడు కాకుండా చైనా మాంజా విక్రయాలు జరిగాయి. పోలీసులు నిఘా పెట్టడడంతో పాటు చైనా మాంజా వాడొద్దని హెచ్చరించనప్పటికీ యువకులు, చిన్నారును చైనా మాంజాతోనే పతంగులు ఎగరవేశారు.

### మాంసం ధరలకు రెక్కలు

సంక్రాంతి సందర్భంగా మంగళవారం జనగామ జిల్లాలో మాంసం విక్రయాలు భారీగా జరగనున్నాయి. మద్యం వినియోగంలో జనగామ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండగా మాంసం విక్రయాల్లోనూ రెండు, మూడు స్థానాల్లో ఉంది. మేక మాంసం ధర గతంలో కిలో 900 రూపాయలు ఉండగా ఇప్పుడు వెయ్యికి పెరిగింది. ఇక చికెన్ ధరలు స్కిన్‌తో కలిపి కిలో 200 రూపాయలు ఉండగా 220 రూపాయలకు పెంచారు. స్కిన్ లేకుండా గతంలో 230 రూపాయలు ఉండగా పండగ సందర్భంగా 250 రూపాయలు పెంచారు. ఇలా మాంసం ధరలు సైతం ఆకాశానికి అంటాయి.

అయినా మాంసం, మద్యం ప్రియులు మాత్రం ధరల్ని లెక్కచేయకుండా కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయి. కొందరు ముందస్తుగానే ఆర్డర్ చేసుకోగా కొందరు ఐదారుగురు మిత్రులు కలిసి ఏకం మేకల్ని కొనుగోలు చేసిన .పరిస్థితి.

## హేమాచలంలో భక్తుల రద్దీ

**ప్రజాపక్షం/మంగపేట:** తెలంగాణలో యాదగిరిగుట్ట తర్వాత రెండవ యాదగిరిగుట్టగా పిలుచుకునే మల్లూరులో స్వయంగా వెలిసిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు హేమాచల శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో సంక్రాంతి పండగ పర్వదినాన ప్రభుత్వ కార్యాలయాలకు పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో సోమవారం బోగి రోజున పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో హేమాచలం అంతా హరినామ స్మరణతో మార్మోగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా సకల ఏర్పాట్లు ఆలయ అధికారులు చేశారు.



### శ్రీలక్ష్మి నరసింహుడికి వరపూజ మహోత్సవం..

మల్లూరులో హేమాచల కొండల్లో వెంచేయున్న అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు అశ్రిత జన రక్షకుడు భక్తవత్సలుగైన శ్రీ లక్ష్మి నరసింహస్వామి వరపూజ మహోత్సవం మంగళవారం శ్రీ క్రోధి నామ సంవత్సరం సంక్రాంతి పర్వదినం పుష్యమి నక్షత్ర యుక్త కర్కాటక లగ్నమందు శ్రీ స్వామివారికి ఆజ్ఞనుసారం వేద పండితులు అర్చక స్వాములచే రాత్రి 9 గంటలకు మల్లూరు గ్రామం వద్ద వరపూజ మహోత్సవం జరుగునని, ఆ శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆది లక్ష్మి, చెంచులక్ష్మి వరపూజ కార్యక్రమాన్ని తిలకించడానికి శ్రీ హేమాచలుని భక్తులు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృప కటాక్షాలు పొందాలని ఆలయ ఈవో శ్రవణం సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామీణ క్రీడల్లో యువత కేరింతలు



**ప్రజాపక్షం/చిట్యాల:** భోగి సంక్రాంతి పండుగ ను పురస్కరించుకుని మండలంలోని గోపాలపురం గ్రామంలో సోమవారం చిట్యాల మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించగా యువత ఇతర గ్రామాల నుండి కబడ్డీ క్రీడాకారులు గ్రామానికి చేరుకోగ గ్రామంలో పండగ వాతావరణం మరింత సందడిగా మారింది క్రీడాకారులు కేరింతలతో కోర్టులో దిగగా కబడ్డీ జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, మహమ్మద్ రబ్బాని, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గొర్రె శశి కుమార్, ప్రజాపక్షం రిపోర్టర్ కాట్రేవుల ఐలన్న,సీనియర్ కబడ్డీ క్రీడాకారులు గోవిందల భద్రయ్య, గోల్కొండ సతీష్, నీలం కుమారస్వామి, కొండ కృష్ణ, తౌటు సంజీవ్, క్రీడల ఆర్గనైజింగ్ నిర్వహణ కమిటీ కోరుకొప్పుల వెంకటేష్ గౌడ్, కోడూరు రాజు, నీలం శాంతి కుమార్, కోడూరు తరుణ్, తౌట్ పవన్ అందరితో కలిసి రబ్బాని ట్రాస్ వేసి ఆటలను ప్రారంభించారు. క్రీడాకారులందరికీ ఉత్సాహం నింపుతూ గ్రామస్తులు పిఈటి లు చల్ల శ్రీనివాసరెడ్డి కూచన బిక్షపతి పాలకుర్తి నవీన్ క్రీడాకారుల అందరికీ సహకారాన్ని అందిస్తు ఇతర గ్రామాలనుండి వచ్చిన గ్రామాల పెద్దలకు క్రీడాకారులకు గోపాలపురం గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారంతో ఆటలు ముగియనున్నట్లు క్రీడా నిర్వహణ కమిటీ తెలిపారు.



# గోదాదేవి కల్యాణం



**ప్రజాపక్షం/నెక్కొండ:**హిందువులు కార్తీక మాసంలో పరమశివుని ధనుర్మాసంలో శ్రీమహా విష్ణువును విశేషంగా పూజిస్తారు జనవరి 13 తో మూయనున్న ధనుర్మాసంలో గోదాదేవిని విశేషంగా పూజిస్తారు. ఈ నెల రోజులు అమ్మవారికి రోజుకొ రకంగా పూజాలు నిర్వహిస్తారు. గోదాదేవి జననం వివాహం విశిష్టతల గురించి పండిత పామరులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. విశిష్టాద్వైత సంప్రదాయం ప్రకారం ఆండాళ్ లేదా గోదాదేవి సాక్షాత్తూ భూదేవి అవతారం. రామాయణంలో సీతలాగానే ఆమెకూడా అయోనిజ. జనకునికి సీత నాగేటిచాలులో దొరికినట్లుగా గోదాదేవి విష్ణుచిత్తునికి తులసీవనంలో దొరికింది. మనందరి కళ్లకూ రాతిబొమ్మగానే కనిపించే శ్రీరంగనాథుణ్ణి పెళ్లాడి ఆయనలోనే లీనమైపోయింది. గోదాదేవి అప్పటినుంచి ఆమె ఆండాళ్ అయింది. ఆండాళ్ అంటే రక్షించడానికి వచ్చినది అని అర్థం, ఆమె దొరికినప్పుడు విష్ణుచిత్తుడు పెట్టుకున్న పేరేమో కోదై అంటే పూల దండ. తాను ముడిచి విడిచిన పూలను స్వామికి ఇచ్చి, ఆముక్తమాల్యద అని పేరు తెచ్చుకుంది. చూడికుడుత్త నాచ్చియార్, నప్పిన్నెప్పెరాట్టి, ఆండాళ్ అని వివిధ పేర్లతో ప్రస్తుతులు పొందిన ఆమె శ్రీరంగనాథుని ఇల్లాలు కావడం వెనుక తిరుప్పావై వ్రత మహిమ దాగుంది. ధనుర్మాసం నెలాళ్లూ గోదాదేవి రోజుకొక్క పాశురంతో తిరుప్పావై గానంతో శ్రీరంగనాథుని అర్చించింది. ఆమె భక్తికి మెచ్చిన స్వామి పాండ్యరాజు కలలో కనిపించి వివాహానికి ఏర్పాట్లు చేయమన్నాడు. వివాహానికి తరలిరావలసిందిగా విష్ణుచిత్తులకు కబురందింది. రాజు పంపిన పల్లకీనెక్కి కల్యాణానికి తరలి వెళ్తూ విరహోత్కంఠిత అయిన గోదాదేవి మరో ప్రబంధం రచించింది. అది ద్రవిడ సాహిత్యంలో నాచ్చియార్ తిరుమొళిగా ప్రసిద్ధి కెక్కింది. ఒక రాతిబొమ్మను మానవకాంత పెళ్లాడే చిత్రమైన దృశ్యాన్ని చూడడానికి ప్రజలు తండోపతండాలుగా వచ్చారు. శ్రీరంగంలోని చిత్రవీధిలో నిండిపోయిన అశేష జనవాహిని మధ్య పల్లకి దిగింది పెళ్లికూతురు. దేవాలయపు ఉత్తరపు వీథిలో భోగి పండుగనాడు గోదాకల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కల్యాణ తంతు ముగిసిన మూలమూర్తికి అప్పగింతలు పెట్టడానికి పాండ్యరాజు వంటివారంతా తోడురాగా కన్యాదాత పెరియాళ్వార్ అమ్మను తోడ్కొని వెళ్లారు. గర్భాలయంలో శేషశయన మూర్తిగా దర్శనమిచ్చే శ్రీరంగనాథుని పాదాలను గోదాదేవి స్పృశించింది. స్వామి పాదాల వద్దసాక్షాత్తూ మహాలక్ష్మిలా ఆమె కూర్చునేంత వరకూ అందరికీ కనిపించి ఆయనలో లీనమయ్యింది గోదాదేవి అప్పుడు అర్థమయింది గోదా కళ్యాణం కి వచ్చిన అందరికీ గోదాదేవి మహావిష్ణువు సతీమణి అని ఆనాటి నుండి నేటి వరకు ధనుర్మాసంలో గోదా కళ్యాణం యావత్ భారత దేశంలో నిర్వహించడం ఆనవాయితీ గా చేస్తున్నారు.

# క్రీడాలు స్నేహ సంబంధాలు పెంపొందిస్తాయి : సారంగపాణి



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** గ్రామీణా ప్రాంతాలలో క్రీడాలు మానసిక ఉల్లసంతో పాటు స్నేహ సంబందాలు మెరుగు పరుస్తాయని వరంగల్ జిల్లా నల్లబెల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి అన్నారు . సోమవారం మండలంలోని నారక్కపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సహకార సంఘ డైరెక్టర్ చెన్నమల్ల నర్సయ్య స్మారకార్థం ఆయన కుమరులు చెన్నమల్ల చైతన్య ,కిరణ్ ,ఆలోచనలు నిర్వహిస్తున్న నర్సంపేట డివిజన్ కబడ్డి పోటిలను ప్రారంభించారు . ఈ సందర్బంగా బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు బానోతు సారంగపాణి మాట్లాడుతూ గత ఏడాది అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సహకార సంఘం డైరెక్టర్ చెన్నమల్ల నర్సయ్య విప్లవ పార్టీలో క్రమ శిక్షణతో ఏదిగి తెలంగాణ రాష్ట ఉధ్యమంలో రాష్ట సాధనే లక్ష్యంగా పార్టీకి అంకిత భావంతో పని చేశారన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గుండాల రాయకోమురు ,పిఈటిలు రవి ,శ్రీకాంత్ ,బిక్షపతి ,మాజీ సర్పంచు మోర్తాల రామారావు తదితరులు పాల్గోన్నారు.

# ప్రాచీన బౌద్ధ శాస్త్రీయ ఆత్మీయ పలకరింపును పాటించాలి



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** పుట్టిన ప్రతి వ్యక్తి మరణించక తప్పదు ప్రతి కుటుంబంలో తప్పకుండా మరణం వస్తుందని అలాంటి సందర్బంలో ప్రతి ఒక్కరు కడుపు చల్లా పేరుతో మధ్యం ,మాంసాన్ని ఇష్టాను సారంగా ఆర్థికంగా ఖర్చుపెడుతున్నారని అలా కాకుండా ప్రాచీన బౌద్ధ శాస్త్రీయ ఆత్మీయ పలకరింపును పాటించాలని తెలంగాణ రాష్ట విధ్యావంతుల వేధిక రాష్ట ఉపాధ్యాక్షులు డాక్టర్ పి.జగదీష్ కోరారు. ఆదివారం రాత్రి వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన డీలర్ జన్ను ప్రభాకర్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరమర్శించి ఓదార్చరు . ఈ కార్యక్రమంలో స్వేరో లెక్చరల్ గాదె ఇసాక్ ,రఘుపతి ,కొర్ర రమేష్ ,వినయ్‌స్వేరో ,మాజీ ఎంపిటిసి జన్ను జయరావు ,పరికి రత్నం ,కలెపెల్లి రఘువరన్ తదితరులు పాల్గోన్నారు .

# ఇందిరా సెంటర్లో రగోతమ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో 1990లో ప్రియదర్శిని యూత్ అసోసియేషన్ స్థాపించి 1991లో మాజీ భారత ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించిన చల్ల రగోతంరెడ్డి రైతు కుటుంబంలో పుట్టి రైతు సమస్యలు తెలిసిన వ్యక్తిగా కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నో పోరాటాలు చేసి అనుకోకుండా విద్యుత్ శాఖలో ఏఈగా ఉద్యోగం సంపాదించి, ఈ మధ్యకాలంలోనే పదవి విరమణ పొంది స్వగ్రామం నెక్కొండకు రావడంతో భోగి పండుగ రోజు అతని జన్మదినం కావడంతో ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇందిరాగాంధీ సెంటర్లో అతని చేత మిత్రులు కేక్ కట్ చేపించి బాణాసంచా కాల్చి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ టిఎస్ రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ ఇదునూరి యాకయ్య, రైతు సంఘం నాయకులు చల్లా కిషన్ రెడ్డి, గరికపాటి కృష్ణారావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు, రేషన్ షాప్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు గోరంట్ల వెంకటనారాయణ, ప్రియదర్శిని యూత్ అధ్యక్షుడు బండ రంజాన్ రెడ్డి, చల్లా లక్ష్మారెడి, జిల్లా ముదిరాజ్ సంఘం నాయకుడు తోట సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు రామారావు భద్రయ్య, బొడ్డుపల్లి రాజు, ఎస్కే లాల్, వనమిత్ర నల్లగొండ సమ్మయ్య, వీరస్వామి, పలుసం రాజేందర్, సారంగం, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేత



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన యూత్ నాయకులు గంగారపు ఎల్లయ్య తల్లి గంగారపు ముత్తమ్మ, కరెంట్ షాక్ తో శివరామపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగపూరి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో బియ్యం నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, తాళ్లపల్లి సంతోష్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ లు కర్ర సరితరవీందర్ రెడ్డి, చెదుపాక కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దేశబోయిన ఉపేందర్, నాగపూరి సోమయ్య, పూస వెంకటేశం,పెండ్లి వెంకన్న, రవి, శాస్త్రబోయిన యాకయ్య, ఎనబోతుల మల్లేశం, పిరని వెంకన్న,చెదుపాక యాకయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడిగా నూనె అనిల్ యాదవ్



**ప్రజాపక్షం/రాయపర్తి:** భారతీయ జనతా పార్టీ రా యపర్తి మండల నూతన అధ్యక్షునిగా మండల కేం ద్రానికి చెందిన నూనె అనిల్ యాదవ్ సోమవారం ఎన్నికైనట్లు సోమవారం జనగామ జిల్లా ఎన్నికల అధికారి ప్ర కాష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నూనె అనిల్ యా దవ్ మాట్లాడుతూ నేను గతంలో ఎబివిపిలో మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక బాధ్యత లు నిర్వర్తించి 5 సంవత్సరాలు పూర్తి సమయ కార్యకర్తగా విద్యార్థులను సంఘటీతం చేస్తూ విద్యార్థుల సమస్యల పై పోరాటం చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో చరకుగా పోరాటం చేసి రాష్ట్ర సాధనలో భాగస్వామ్యం కావడం, భారతీయ జనతా యువజన విభాగం లో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా లోక్ సభ ఎన్నికల రాయపర్తి మండల కన్వీనర్ గా బాధ్యలు చేయడం జరిగిందని అన్నారు. నాపై నమ్మకం తో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి సహకరించిన జన గాం జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, కోకన్వీనర్ సుంకరనేని కోటేశ్వరరావు, జనగామ జిల్లా సిఓ రిటర్నింగ్ అధికారి దొంగరి మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రామ్, బిజెపి సీనియర్ నాయకులకు, ధన్యవాదాలు తెలిపారు.

# వైభవంగా గోదా రంగనాథుల కల్యాణం



**ప్రజాపక్షం/గూడూరు:**ధనుర్మాస వ్రత ప్రయుక్త వైకుఠ ఏకాదశి పర్వదినం అనంతరం శ్రీ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో గోదాదేవి రంగనాథుల కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయల వ్యవస్థాపకులు లింగాల రాధిక సుధీర్‌రెడ్డి దంపతులు భోగి కళ్యాణోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. కళ్యాణం అనంతరం తదియారాధన ప్రసాద వినియోగ భగత్ కైంకర్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఎస్‌టి కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌దంపతులుస్వామివారికిప్రత్యేకపూజలు చేశారు.

# తొపనపల్లిలో డప్పు కళాకారుల ప్రదర్శన



**ప్రజాపక్షం/నెక్కొండ:** ఈనెల 17న వరంగల్ జిల్లాకు మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్న సందర్భంగా తొపనపల్లి గ్రామ డప్పు కళాకారులు తరలి రావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈదినూరి వెంకన్న విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు, వెయ్యి గొంతుల గురించి దిశా నిర్దేశం మందకృష్ణ అందించినట్లు ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా ఈరోజు తొపనపల్లి గ్రామంలో డప్పు కళాకారుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. డప్పు కళాకారుల అధ్యక్షులు కనకయ్య యాకయ్య, అశోక్, మహేందర్ మహేష్, వెంకన్న, సంపత్, రాజశేఖర్, దేవేందర్, ఏలియా, యాకయ్య, శరత్, రాజు, కృష్ణ, సాయికుమార్ భరత్, శ్రీను, పాల్గొనగా, వీరితోపాటు సింధు హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు గద్దం రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జంజల యాకయ్య, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి కొమ్ముకార్తి క్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో భోగి మంటల సంబరాలు



**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పలు గ్రామాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం రోజు భోగి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని కచ్చిర్ బండ లో భోగి మంటల సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఖచ్చిర్ బండ వాసులు భోగిమంటలు ఏర్పరచుకొని చలి నుండి వెచ్చదనం తో హాయ్ ధనాన్ని ఆస్వాదించారు. రైతన్నల పంటలు ఇంటికి చేరుకోగా ఇంట్లో పాడి పంటలతో కొత్త అల్లుళ్ల తో పిండి వంటకాలతో వాడ వాడల గుమగుమలు వ్యాపించాయి.

# సంక్రాంతి సందర్భంగా ముగ్గులు, క్రికెట్ పోటీలు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:**సంక్రాంతి సందర్భంగా పలు సంఘాలు, రాజకీయ పార్టీలు, వార్డు కౌన్సిలర్లు క్రికెట్, ముగ్గుల పోటీలు నిర్వయించారు. జనగామ పట్టణంలోని 12వ వీవర్స్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వయించారు. విజేతలకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బనుక శివరాజ్ యాదవ్, టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ పోటీలు నిర్వయించడం అభినందనీయమన్నారు. గెలుపుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయగా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, కాలనీ వాసులు వంగ యుగేందర్, శ్రీరామ్ శ్రీనివాస్, కోడం శ్రీనివాస్, బొంతపల్ల నాగరాజు, బత్తిని వెంకటేష్, బిట్ల చిన్న, బొంతపల్లి చిన్న, బత్తిన శివకృష్ణ, కొండ కిరణ్, పాశికంటి వెంకటేశ్, భోగా నగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.




17వ వార్డు కౌన్సిలర్ అనిత ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు



జనగామ పట్టణంలోని 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వయించారు. ప్రెస్టన్ మైదానంలో అంజనేయ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ఘనంగా జరిగాయి. గెలుపొందిన క్రీడాకారులను బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జక్కుల అనిత వేణు మాదవ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా ఆనవాయితీగా క్రికెట్ పోటీలు నిర్వయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ యూత్ అధ్యక్షులు బెజారి కేశవులు, వార్డు ప్రముఖులు కూరపాటి రాజచంద్ర, కందుల రాజు, మాటూరి శ్రీను, పండుగ సాయి, నిమ్మ రాకేష్, కానుగంటి లక్ష్మ న్, చిగురు నవీన్, మార్క ప్రవీణ్, చింతకింది నరేష్, సులేఘం రాఘవేందర్, రాగవుల మహేష్, తాళ్ల శ్రీకాంత్, ఉదయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో భోగిమంటలు



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలో ప్రగతి యువజన సంక్షేమ సంఘం, ప్రగతి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా భోగి వేడుకలు నిర్వహించారు. తెల్లవారుజామున రావి చెట్టు వద్ద భోగి మంటలు నిర్వహించారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా ఉత్సాహంగా ఆటపాటలతో భోగి మంటలను జరుపుకున్నారు. అలాగే ప్రజలు భోగభాగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యూత్, ప్రగతి స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు బాలసాని కుమారస్వామి, పబ్బు అశోక్, సభ్యులు బాలసాని దేవేందర్, పబ్బు సతీష్, ఓదెలు, కుమారస్వామి, సతీష్, చరణ్, రాజేందర్, కరుణ్, లింగమూర్తి, నాగరాజు, జగన్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కమలాపూర్ మండల కేంద్రంలో పంబలవాడ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో భోగి మంటలు నిర్వహించారు.

## నిరుపేదలకు అండగా నిలుస్తున్న సర్వర్ ఫౌండేషన్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**నిరుపేద బాధిత కుటుంబాలకు సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు అన్నారు. ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామానికి చెందిన రేణుకుంట్ల దేవక్క ఇటీవలే అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు సోమవారం వెళ్ళి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు 50 కేజిల బియ్యం అందించారు. బాధితులకు ఆపద సమయంలో సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆసరాగా ఉంటుందని వారన్నారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు మామిడిపెల్లి రమేష్, లావుడ్య సుఖ్రాం, చంటి, అనిల్, అజీజ్ పాషా, మహేష్, శ్రీమాన్, నగేష్, రాజేష్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## విద్యుత్ నగర్‌లో భోగి మంటల సంబరాలు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ విద్యుత్తు నగర్ కాలనీవాసులు సోమవారం సాంప్రదాయబద్ధంగా భోగిమంటల ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్ నగర్ కాలనీ ఆలయ ప్రాంగణంలో ఉదయం కాలనీవాసులు మహిళలు, పురుషులు ఎంతో భక్తి శ్రద్ధలతో భోగిమంటల ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ నగర్ కాలనీ అధ్యక్షుడు నల్ల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా విద్యుత్ నగర్ కాలనీ వాసులు సాంప్రదాయ బద్ధంగా క్రాంతి భోగి మంటలు ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ నగర్ కాలనీవాసులు అందరికీ వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులందరూ పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### మాజీ చీఫ్ విప్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** కార్యకర్తలను, వారి కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హసన్‌పర్తి మండలం బైరాన్ పల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ ములకలపల్లి కుమారస్వామి ఇటీవల మరణించారు. కాగా పార్టీ సభ్యత్వ బీమా చెక్కు రెండు లక్షలు రాగా దాస్యం వినయ్ భాస్కర్ వడ్డేపల్లి ఇంటి వద్ద సోమవారం చెక్కును బాధిత కుటుంబసభ్యులు (కుమారస్వామి భార్య సవితకు) అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. పార్టీకి బలం కార్యకర్తలే అని, పార్టీని కష్టకాలంలో అంటిపెట్టుకొని ఉన్న వారికి మంచి రోజులు వస్తామని అన్నారు. పార్టీ కార్యకర్తల కష్టసుఖాలు తెలిసే ప్రమాద బీమా సౌకర్యాన్ని ఉచితంగా కల్పించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో హాసన్ పర్తి మండలం అధ్యక్షులు బండి .రజని కుమార్, బైరాన్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కుందూరు సాంబ రెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైరి మధుకర్ రెడ్డి , పీఏసీఎస్ మల్లారెడ్డి పల్లె సొసైటీ వైస్ చైర్మన్ ములకలపల్లి జయ శంకర్, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గోగుల శ్రీనివాస్, టీఆర్ఎస్వీ నాయకులు జట్టి. రాజేందర్, నాయకులు పిడుగు రాజేందర్, యాదగిరి, శివకుమార్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## 7న లక్షడప్పులు.. వేయి గొంతుల సభను విజయవంతం చేయాలి

### ఎంఎస్‌పిజిల్లా అధ్యక్షుడు సురేందర్‌మాదిగ

**ప్రజాపక్షం / వేలేరు :** ఎస్‌సి వర్గీకరణ అమలును రాష్ట్రాలలోనే చేసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పునిస్తే తెలంగాణముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి దేశంలోనే మొట్టమొదటగా అసెంబ్లీలో ఎస్‌సీవర్గీకరణను అమలు చేస్తానని చెప్పి వివిధరకాల ఉద్యోగాలకు సంబందించిన నోటిఫికేషన్‌లు జారీచేస్తూ ఉద్యోగాలను భర్తీచేయడంవలన నిరుద్యోగులకు అన్యాయం జరుగుతోందని ఎంఎస్‌పి హనుమకొండజిల్లా అధ్యక్షుడు బండారు సురేందర్‌మాదిగ అన్నారు.సోమవారం వేలేరుమండలకేంద్రంలోని అమర వీరుల స్థూపంవద్ద ఎంఎస్‌పి మండలఅధ్యక్షుడు కనుకం రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅథిధులుగా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బండారు సురేందర్ మాదిగ,ఎంఎస్‌పి జిల్లా అధికారప్రథినిధి గంగారపు శ్రీనివాస్‌లు హాజరై మాట్లాడారు.తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్‌సీవర్గాకరణను అసెంబ్లీలో అమలు చేస్తానని చెప్పి మాదిగలను మోసం చేసిన సంధర్భంగా హైదరాబాద్‌లో ఫిబ్రవరి7న1000గొంతులు,1లక్ష డప్పులతో చేసేమహాప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా సిఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటప్రకారం ఎస్‌సీవర్గీకరణను అమలు చేయాలని కోరారు.కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బండారు సురేందర్ మాదిగ,ఎంఎస్‌పి జిల్లాఅధికార ప్రథినిధి గంగారపు శ్రీనివాస్,ఎంఎస్‌పి వేలేరుమండలఅధ్యక్షుడు కనుకం రాజయ్య,అధికారప్రథినిధి రామంచ యేసు,ఎంఆర్‌పిఎస్ మండలఅధ్యక్షుడు హనుమకొండ మనోజ్‌కుమార్, నాయకులు జోగు మల్లయ్య,అక్కల శంకర్,కనుకం కరుణాకర్,మోతె కనుకయ్య,కనుకం సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయం చేసే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి స్తాయిలో రుణమాఫీ కాక, వ్యవసాయ పంట విస్తీర్ణం పెరిగిన రైతుల ఆదాయం మాత్రం అంతకంతకు పడిపోతుందని, అన్ని ప్రాంతాలలో సన్నవడ్లు సేద్యం కాక కొన్ని చోట్ల దొడ్డు వట్లు సేద్యం చేయడం వలన రైతుల బోనస్ నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో 3లక్షలకు పైగా రైతులు దాదాపుగా 47.01 మెట్రిక్ టన్నుల ధాన్యం పండించగా 28.21 దొడ్డు వడ్లు, 18.78 మెట్రిక్ టన్నుల సన్నధాన్యం పండించారని అధికారులు లెక్కలు చెబుతున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ.348 కోట్లను నిలుపుదల చేసిందని, దీనివలన రైతులు అయోమయానికి గురవుతున్నారని, ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది కనుక వెంటనే పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా 2023 సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో 38 శాతం విస్తీర్ణంలో 25.05 లక్షల ఎకరాల్లో రైతులు సన్నవడ్లు సాగు చేయగా 2024 సంవత్సరంలో 66.78 లక్షల ఎకరాల్లో 61 శాతం ధాన్యం పండించగా 40.55 శాతం సన్న వడ్లు సాగు చేయగా కేవలం 26.23 శాతం దొడ్డు వడ్లు సాగు చేశారని అధికార లెక్కలు చెబుతున్నాయి. రాబోయే కాలంలో దొడ్డు వడ్ల సాగు ప్రశ్నార్థకంగా మారోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీను, ఆదిరెడ్డి, అమర్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



ప్రజాపక్షం/దేవరుప్పుల: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎస్ఐ సృజన్‌కుమార్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని మాదాపురం గ్రామంలో గొర్రె సతీష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్ఐ సృజన్‌కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయన్నారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల పరిధిలోని బచ్చు రాజు పల్లి గ్రామానికి చెందిన కొమ్ము ప్రవీణ్, కు 10500 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను బాధిత కుటుంబానికి సోమవారం కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు వినోద్ నాయక్, ఎంఎస్ఎస్ఓ నాయకులు శ్రీనివాస్ నాయక్, సుధా మల్లేశం, స్వామి, మల్లేశం, సొంచు స్వామి, యాదగిరి, సత్యం, రమేష్, నక్క మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డ్ నెంబర్ అక్కలి రాజు భార్య లలితకు సిఎంఆర్ఎఫ్ 54000 రూపాయల చెక్కును శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ సహకారంతో రాంపూర్ దయాకర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. దయాకర్ మాట్లాడుతూ శాస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ పథకము ఎంతో సహాయ పడుతుందన్నారు. చెక్కులను మంజూరు చేయించిన వైస్ చైర్మన్ కు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి భాగ్యలక్ష్మి సిద్ధరాములు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అక్కల దుబ్బరాజు, సోమన్న గారి మహిపాల్, చిగుళ్ల మల్లేశం, సోమన్న గారి సుధాకర్, ఇంద్రసేన, బాలయ్య, ఎల్లం, గోపరి పెంటయ్య, కాస ఆంజనేయులు, ఎక్స్ ఉపసర్పంచ్ కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రూ.15 వేలు సహా వర్షాకాలం పంట భరోసా ఇవ్వాలి



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసాను 15 వేల తో పాటు వర్షాకాలం పంట భరోసాను ఇవ్వాలని బిఆర్ఎస్ నాయకులు, మెదక్ పట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా పేరుతో ప్రభుత్వం సంవత్సర కాలం పాటు రైతులను మభ్యపెట్టిందని దుయ్యబట్టారు. రైతు డిక్లరేషన్ లో మేనిఫెస్టోలో ఏడాదికి ఎకరానికి 15వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని, కౌలు రైతులకు ఎకరాకు 15 వేల రూపాయలు ఇస్తామని, రైతు కూలీలకు సంవత్సరానికి 12000 ఇస్తామని, రైతు భీమా 10 లక్షల రూపాయలకు పెంచుతామని రెండు లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో రైతులకు చేస్తామని, చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నారని విమర్శించారు. కేవలం కొంతమంది రైతులకు మాత్రమే ఇచ్చి మిగతా రైతులకు ఎగనామం పెట్టిందని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం వాగ్దానాలన్నిటిని తుంగలో తొక్కి కేవలం రైతు భరోసా మాత్రం ఎకరాకు సంవత్సరానికి 12000 ఇస్తామని అది ఒక సంవత్సరం భరోసాను ఎగగొట్టి రైతులను మోసం చేసే ప్రభుత్వముగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న రైతు భరోసాను ఇచ్చిన మాట ప్రకారం 15 వేల రూపాయలతో పాటు వర్షాకాలం రైతు భరోసాను రైతులకు ఇవ్వాలని స్పష్టం చేశారు. కౌలు రైతులకు,రైతు కూలీలకు తక్షణమే ఇచ్చితమ మాట నిలబెట్టుకోవాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని ఆంజనేయులు పేర్కొన్నారు.


## మూడవరోజు రిలే దీక్షలో పాల్గొని సంఘీభావాన్ని తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



ప్రజాపక్షం/నిజాంపేట్: నస్కల్ రోడ్డు నిర్మాణ పనుల కొరకై రిలే నిరాహార దీక్ష మూడవరోజులో భాగంగా సోమవారం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న వారికి మండల బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నస్కల్, నగరం రాంపూర్, నందగోకుల్, గ్రామాలకు సంబంధించి బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 24 కోట్ల రూపాయల మంజూరు చేస్తేనే కల్వర్టు పూర్తి చేసుకుని, మరమత్తు పనులు జరుగుతున్న సమయంలో ఎలక్షన్ కోడ్ రావడంతో రోడ్డు పనులు పూర్తిగా ఆగిపోయాయని. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరం కాలం గడుస్తున్న రోడ్డు విషయంలో ఎక్కడ వేసిన గొంగడిలా అక్కడనే ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వ తీరు కనిపిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే మాజీ ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,ఆధ్వర్యంలోనే పనులు పూర్తి అయ్యేవని ఎలక్షన్ కోడ్ రావడంతో పనులు ఆగిపోయాయని, ఇప్పుడున్న ప్రభుత్వం మాటలకే పరిమితమవుతున్నారు కానీ అభివృద్ధి చేతుల్లో చూపించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. నాలుగు గ్రామాల ప్రజలు రోడ్డు బాగో లేక నానా అవస్థలు పడుతున్న పట్టించుకోకపోవడం దారుణం అని ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని, బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ సంగు స్వామి, రెడ్డి శెట్టి రవీందర్, మాజీ ఎంపీటీసీ బాల్రెడ్డి, చల్మెటి నాగరాజు, లచ్చపేట రాములు గౌడ్, నరేందర్, నగేష్, మల్లేష్, ఎల్లం యాదవ్, దుబాసి సంజీవ్, నరేష్ గౌడ్, బిక్షపతి, బజార్ తిరుమల్ గౌడ్, తాడెం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


## కల్యాణం..కమణీయం

✻ పెద్దఎత్తున హాజరైన భక్తులు



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : పవిత్ర ధనుర్మాసోత్సవంలో భాగంగా సిద్దిపేట వెంకటేశ్వరాలయంలో సోమవారం కన్నుల పండువగా గోదారంగనాథుల కల్యాణం అత్యంత వైభవ వైభవంగా నిర్వహించారు. కమనీయం.రమణీయం ఘనంగా గోదారంగనాథుల కల్యాణం కొత్త వెంకటేశ్వరాలయంలో నిర్వహించారు. గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగిపోయాయి. వెంకటేశ్వరాలయం ప్రాంగణంలో ఉన్న శ్రీనివాస ధ్యాన మందిరంలో గోదారంగనాధుల కల్యాణానికి ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గోదరంగనాధుల ఉత్సవ విగ్రహాలను అత్యంత వైభవంగా అలంకరించారు. ఆలయ చుట్టు మేళాతాళాల మధ్య ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఆనంతరం ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకిలో ఊరేగించారు. ఆనంతరం వేదమంత్రోచ్ఛరణలు, మేళాతాళాల మధ్య గోదారంగనాధుల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఆనంతరం గోదారంగనాధులకు వడి బియ్యం మహిళలు సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు సమర్పించారు. కల్యాణంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ ఈఓ విశ్వనాథశర్మ. ఆలయకమిటి చైర్మన్ రమేష్ విష్ణు, ఆలయ అర్చకులు వెంకటాచార్యులు, కలకుంట్ల కృష్ణమాచార్యులు, చిలకమర్రి నర్సింహచార్యులు, వేదాంత చార్యులు. పొడిశెట్టి రామకృష్ణచార్యులు,వీణాచార్యులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో స్థానిక మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారక వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెంచుతుందని అన్నారు. యువత ఎల్లప్పుడు సెల్ ఫోన్లకు పరిమితం కాకుండా, చెడు మార్గంలో వెళ్లకుండా ఉండేందుకు క్రీడలు ఎంతగానో దోహద పడుతాయని అన్నారు. క్రీడాకారులు సమైక్య భావనతో పోటీలో పాల్గొని వాలీబాల్ టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు,మహాదేవపూర్ మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు అస్సర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదుగుల పవన్ శర్మ, కాంగ్రెస్ నాయకులు కోట సమ్మయ్య, నగేష్ యాదవ్, గండెసిరి సత్యనారాయణ, మధుసూదన్, షేక్ జానీ, సుంకరి సీతయ్య, దూది రాకేష్, నిర్వాహకులు ఇమ్రాన్, బన్నీ, శ్రీకాంత్, అంజి పిఈటీ రాజ్ కుమార్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్, రేవంత్‌రెడ్డిలకు పాలాభిషేకం



ప్రజాపక్షం/కొహెడః కొహెడ మండలం తంగళ్లపల్లి గ్రామంలో ఈ నెల 29న జరిగే శ్రీ ప్రతాపరుద్ర సింగరాయ లక్ష్మీ నరసిం హస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా ఉండాలని ముందు చూపుతో హుస్నాబాద్ శాసనసభ్యులు, రాష్ట్ర రవాణాశాఖ, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మట్టి రోడ్డు నిర్మాణం కోసం పది లక్షల రూపాయల వ్యయంతో మొరం పోయుటకు నిధులు మంజూరు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌ల చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ధన్యవాదాలు తెలిపారు.మట్టి రోడ్డు నిర్మాణ ప్రారంభోత్సవంను కొబ్బరికాయలు కొట్టి రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయి నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకి ఇరువైపులా మొక్కల తొలగింపు

ప్రజాపక్షం/రేగోడ్: మండల లో ని కొండాపూర్ జగిర్యాల్ వెళ్లే మార్గ మధ్యలో రోడ్డు మూలమలుపులు ఉన్నా రోడ్డ ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగించడం జరిగిది అన్ని ఎస్సై పోచయ్య సోమవారం తెలిపారు రోడ్డ భద్రత వారోత్సవాల సందర్భంగా రోడ్డుకి ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న పిచ్చి మొక్కల తొలగించడం జరిగిది తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు గాలిపటాలు ఏగిరేసిన ప్పుదు విద్యుత్ తీగల దూరంగా ఉండాలని తెలిపారు.

## క్రీడలను ప్రారంభించిన ఎస్ఐ శ్రీదేవి

ప్రజాపక్షం/తరిగొప్పుల: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని నర్సాపూర్ గ్రామంలో నిర్వహించే వన్డే క్రికెట్ పోటీలను తరిగొప్పుల ఎస్ఐ గుగులోతు శ్రీదేవి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామంలో స్నేహపూర్వక వాతావరణం నెలకొనడానికి సామూహిక క్రీడలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. అనంతరం క్రీడల నిర్వాహకులు మ్యాజిక్ బాయ్స్ అసోసియేషన్ సభ్యులు విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహేందర్, ఇరుమల్ల సమ్మయ్య, రాజయ్య, మహేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండల పరిధిలోని బచ్చు రాజు పల్లి గ్రామానికి చెందిన కసిన్య నాయక్ గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, సోమవారం బాధిత కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, రాజు, శ్రీను, ఆంజనేయులు, అంజాగౌడ్, ఎర్ర మల్లయ్య, నరేందర్ నాయక్, విఠల్, యాదగిరి, రవి, సత్యం, దేవనందం, రాజు, జైపాల్, నక్కరాజు, మల్లేశం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నలుగురికి జ్యుడీషియల్ రిమాండ్

ప్రజాపక్షం/రఘునాథపల్లి: మండలంలోని జాఫర్‌గూడెం గ్రామానికి చెందిన కర్ని అశోక్ అనే వ్యక్తిపై ఈనెల 10వ తేదీన జరిగిన భూవివాదం విషయంలో అశోక్ తలపై కొట్టి గాయపరిచి హత్యాయత్నం చేయబోయిన కేసులో అదే గ్రామానికి చెందిన అనుముల రాజు, అనుముల మల్లయ్య, అనుముల నర్సయ్య, అనుముల రాములును పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి నలుగురికి 15రోజుల జ్యూడిషియల్ రిమాండ్ విధించినట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు.

# సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

## ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలని, గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో భగవంతుడి అనుగ్రహంతో అభివృద్ధి పథంలో పయనించాలన్నారు

## ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలను రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. భోగభాగ్యాలతో ప్రజలందరూ సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని, ఈ సంక్రాంతి పండుగ ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని, ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలు భగవంతుడు ప్రసాదించాలని, సిరిసంపదలతో తులతూగాలని, పాడి పంటలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

# సంక్రాంతి ముగ్గులు...సంస్కృతికి రూపాలు



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బిజెపి ఒబిసి మోర్చా జిల్లా కార్యదర్శి,పద్మశాలి సమాజం జిల్లా కార్యవర్గ సభ్యుడు భోగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సోమవారం సిద్దిపేట పట్టణంలోని 6వ వార్డు హనుమాన్‌నగర్‌లో కాలనీ ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పోటీల్లో విజేతలు అజ్జ శ్యామలకు మొదటి బహుమతి,ఎదులాపురం వనజకు రెండవ బహుమతి,కాముని సుప్రియకు మూడవ బహుమతులు గెలుచుకున్నారు.



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామంలో యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంప్రదాయాలు ఉట్టిపడేలా రంగవల్లులతో సంక్రాంతి పండుగకు కొత్త శోభ వర్ణ శోభితమైంది. ఆడపడుచులు మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా ముగ్గులు వేసేందుకు ముందుకు వచ్చి 1ఉత్సాహంతో రంగురంగుల ముగ్గులు వేశారు. ముత్యాల ముగ్గులు బొమ్మల కొలువులు పిండి వంటల గుమగుమలతో పాటు ఆకాశంలో పతంగులతో ఊరంతా భోగి పండుగ వేళ ముగ్గులతో సందడి నెలకొంది. సంక్రాంతికి ఘనంగా స్వాగతం పలుకుతూ ముగ్గుల పోటీలలో పాల్గొన్న ఆడపడుచులకు గెలుపొందిన వారికి నవ చైతన్య స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామ్ మధునయ్య, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, ముఖ్య అతిథిగా విచ్చేసి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మేడిపల్లి రమేష్, అరెల్లి నరేష్ , అరుణ్, సురేష్,సభ్యుల తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** సంక్రాంతి ముగ్గు లు తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు రూపాలని మండల ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షులు అంచూరి యుగంధర్ పే ర్కొన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం జఫర్‌గడ్ టౌన్ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యుగంధర్ మా ట్లాడుతూ రంగురంగుల ముగ్గుల పండు గ వైభవాన్ని పెంచుతాయన్నారు. ముగ్గుల పోటీలలో బజ్జూరి అనూషకు ప్రథమ బహుమతి, దాంశెట్టి శ్రావ్యకు ద్వితీయ బహుమతి, అంచూరి వైశాలికి తృతీయ బహుమతులు దక్కాయి. బెలిదె స్వాతి, పట్టూరి విశాలి, బజ్జూరి వాసవి, చంద దివ్య, పట్టూరి అంకితలకు కన్సలేషన్ బహుమతులు లభించాయి. ఈ కార్యక్రమంలో ముగ్గుల పర్యవేక్షణ కమిటి సభ్యులు దాంశెట్టి సోమన్న, బోనగిరి శ్రవణ్‌కుమార్, గందె సోమయ్య, బెలిదె హరిశంకర్, నాగరాజు, అంచూరి కమల, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు స్పోర్ట్ టీ షర్ట్స్ అందజేత



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొంటున్న రామకృష్ణపూర్ (t) క్రికెట్ టీం సభ్యులకు బిఅర్ఎస్ పార్టి మండల నాయకులు మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు దంపతులు క్రికెట్ క్రీడాకారులకుస్పోర్ట్ టిషర్ట్ అందజేశారు. అనంతరం మాజీ ఎంపీటీసీ అది సునీత రఘు మాట్లాడుతూ,క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని, వారు తెలిపారు.క్రీడాకారులు గెలుపు ఓటములను సహజంగా తీసుకొని ముందుకు సాగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బొడ్డు సదానందం, టౌన్ అధ్యక్షులు నిమ్మల స్వామి, తుమ్మల నాగరాజు, మచ్చ రాజయ్య, రాం కుమార్ స్వామి, రాములు ప్రభాకర్, గ్రామస్తులు క్రీడాకారులు మేకల అశోక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి కాలనీలో భోగి సంబురాలు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక రెడ్డికాలనీలో భోగి భోగి పండుగ సందర్భంగా భోగి మంటలు వేసి సంప్రదాయాలకు నిలయంగా సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మాడ కమల, చీకటి గణేష్, బద్దెల వంశీ, వినయ్ నాయక్, గెల్లి హరీష్, శరత్, శివప్రసాద్ రెడ్డి,ఆదిత్య, రామన్, సాయి, చరణ్ కాలని వాసులు పాల్గొన్నారు.

# గొప్ప మానవతావాది లయన్స్‌ఫౌండర్ మెల్విన్ జోన్స్



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** సమాజంలోని అవసరార్థులను అవసర సమయంలో ఆదుకునే సంస్థ లయన్స్ ఇంటర్నేషనల్‌ను స్థాపించిన మెల్విన్ జోన్స్ గొప్ప మానవతావాది అని లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరుశరాములు అన్నారు. సోమవారం పట్టణంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన మెల్విన్ జోన్స్ 146వ జయంతి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ ఆ మహనీయుని జయంతి ఉత్సవాలను లయన్స్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్‌లో భాగంగా జరుపుకోవడం ఆ మహనీయునికి సమర్పించే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ శ్రీబాష్యం రఘు. జిల్లా క్యాబినెట్ అదనపు కార్యదర్శులు శ్రీరాం రమేష్, గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, పూర్వ రీజియన్ చైర్మన్‌లు ప్రభాకర్‌రావు, రవీందర్, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** బజ్జూరి అశోక్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బజ్జూరి మణికాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఉత్సవాలను ముఖ్య అతిథిగా స్టేషన్‌ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఉత్సవాలను ప్రారంభిస్తూ క్రీడాజ్యోతిని వెలిగించారు. అనంతరం ఎల్లయ్య మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక శక్తిని కూడా పెంపొందిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడలకు పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'గోపా' గౌడ అఫీషియల్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలో మండల (గోపా) గౌడ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షులు పట్టపురి విజయ్‌గౌడ్ ఆధ్వర్యంలో గోపా క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గోపా అధ్యక్షులు పట్టపురి విజయ్‌గౌడ్ మాట్లాడుతూ మండలంలోని గౌడ కులస్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, గౌడ కులస్థుల సమస్యలపై పోరాడుతామన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల ప్రధన కార్యదర్శి తాళ్లపల్లి సుభాష్‌గౌడ్, కోశాధికారి మేడిపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు కొడిమల సురేష్‌గౌడ్, దోరి శ్రీధర్‌గౌడ్, కార్యదర్శులు మొగులగాని సాంబరాజు గౌడ్, మెరుగు రాకేష్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు వద్ద కొండ రంజిత్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

# ఆలేటి ఎల్లవ్వను దర్శించుకున్న ఏసిపి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని బమ్మెర గ్రామ శివారులో ఉన్న ఆలేటి ఎల్లవ్వను సోమవారం వర్ధన్నపేట ఏసీపీ అంటి నర్సయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ డి పవన్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మాజీ సర్పంచ్ జలగం నాగభూషణం, సుడిగల సోమయ్య, బత్తిని సురేష్, రమేష్, వెంకటచారి, తదితరులున్నారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా పెద్దగోని రాజు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని పెద్ద మదూరు గ్రామానికి చెందిన పెద్దగోని రాజు మండల అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి, కేవీఎల్ఎన్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రమేష్, రాంమోహన్‌రెడ్డి, తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానన్నారు.

## గోదా,రంగనాథుల కళ్యాణం



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని, జీడికల్ గ్రామంలోని గల, శ్రీ వీరాచల జీడికంటి రామచంద్ర స్వామి దేవాలయంలో, సోమవారం ధనుర్మాస ఉత్సవాలల్లో భాగంగా గోదా రంగనాథుల, కళ్యాణ మహోత్సవం ఆలయాల అర్చకులచే, భార్గవాచార్యులు, మురళీ కృష్ణ చార్యుల ఆధ్వర్యంలో, అంగ రంగ, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఆలయ నిర్వహణ అధికారి, చిందం వంశీ, దేవాలయ చైర్మన్, ఏలే మూర్తి, దేవాలయ ధర్మకర్తలు, మూటికే శ్రీశైలం, తుపాకుల వెంకటేశం, ఉడుగుల వెంకన్న, జూనియర్ అసిస్టెంట్, కొండబోయిన భరత్, మల్లేశం, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడు ఎన్నిక

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండల భారతీయ జనతా పార్టి అధ్యక్షునిగా ఆవుల శ్రీనివాస్ యాదవ్‌ను సోమవారం జనగామ బాజాపా కార్యాలయంలో ఆ పార్టి జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి నియమించారు. ఎన్నికకు సంబంధించిన నియామకపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండోసారి పార్టివర్గాలు అప్పగించిన జిల్లా అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎన్నికల్లో పార్టి బలోపేతానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి మండలాల అధ్యక్షుల నియామకం



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం మండ ల భాజపా అధ్యక్షుడిగా ఇస్సంపేట గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు బోడకుంట సుభాష్‌ను, జిల్లా కౌన్సిల్ మెంబర్‌గా టీటీఎస్ అంతర్గాం గ్రామానికి చెందిన బానాల స్వామిని, మంథని నియోజకవర్గంలోని మహదేవ్‌పూర్ మండల అధ్యక్షుడిగా రాంశెట్టి మనోజ్, జిల్లా కౌన్సిల్ మెంబర్‌గా పిలమరి సంపత్‌లను సోమవారం నియమించినట్లు పార్టీ జిల్లా ఎన్నికల అధికారి అయ్యనగారి భూమయ్య సోమవారం తెలిపారు. మండలాల్లో భాజపా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

# స్వచ్ఛంద సేవకుడు మాదాసు లింగయ్య



**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ముందు గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతినిత్యం స్వచ్ఛందంగా గత కొంత కాలంగా మండల కేంద్రంలోని రాంనగర్ కు చెందిన మాదాసు (పొట్టి) లింగయ్య సేవ చేస్తున్నారు. ఆ. అంబేద్కరుడిపై ఉన్న అభిమానం.. మమకారంతో.. ప్రతి నిత్యం అంబేద్కర్ విగ్రహం ప్రాంగాణంలో గల గడ్డి పెంపుదల కోసం నీళ్ల పట్టడంతో పాటు అందులో పెరిగే కలుపు మొక్కలను తొలిగిస్తూ... తనకు అంబేద్కర్ పై ఉన్న అభిమానాన్ని చాటుకుంటున్నాడు. అతను పేదరికంలో ఉన్నా.. తన జీవనోపాది కోసం కూలి పని చేస్తూ. కుటుంబాన్ని పోషించుకుంటూ.. జీవన ప్రయాణం సాగిస్తున్నాడు. అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాల్లో జనంలో ఒక్కడిగా పాల్గొంటూనే ఉంటాడు. వక్తల మాదిరిగా పెద్ద పెద్ద ఉపాన్యాసాలు అతను ఇవ్వక పోయిన.. కానీ అతను తన అభిమానాన్ని మాత్రం అంబేద్కర్ పై తన సేవతో చాటుతున్నాడు. అనూహ్య రీతిలో సోమవారం మాదాసు లింగయ్య అంబేద్కర్ విగ్రహం ప్రాంగాణంలో గల గరికలో కలుపు మొక్కలను తీసివేస్తూ.. ఆ గరికకు నీళ్ల పడుతూ కనిపించాడు. ఈ క్రమంలో అతన్ని పాలకరించగా.. ఈ అంబేద్కర్ విగ్రహం ఆవరణలో పని చేయమని ఎవరైనా చెప్పారా.. కూలికి పని చేస్తున్నావా అని ప్రశ్నించగా.. అతను ఎమన్నాడంటే.. నేను ప్రతి నిత్యం వాకింగ్ కు వెళ్లే సమయంలో ప్రతి నిత్యం అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో గరిక తో పాటు మొక్కలకు నీలు పడుతుంటాను, అలాగే ఇందులో పెరిగే కలుపు మొక్కలను కూడ తొలిగిస్తుంటాను అని వెల్లడించారు. ఈ విషయం విని అక్కడ ఉన్న వారు హ్యాట్సాఫ్.. మాదాసు లింగన్న అంటూ ప్రతి ఒక్కరూ కొని ఆడారు.

## కన్నుల పండువగా.. గోదా రంగనాయకుల కళ్యాణం



**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణలోని కళ్యాణ మండపంలో సోమవారం దనుర్మాసోత్సవాల్లో భాగంగా గోదా రంగనాయకుల కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఉత్సవ మూర్తుల విగ్రహాలను అలంకరించి వేదిక పై ఆశీనులను చేసి కళ్యాణోత్సవాన్ని వేద పండితులు శాస్రోత్తంగా, సంప్రదాయబద్దంగా మంత్రోశ్చరణాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదా రంగనాథస్వామిల కళ్యాణ విశేషాలను వేద పండితులు భక్తులకు ఆసక్తికరంగా వివరించారు. స్వామి వారి కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం వేదంపండితులు భక్తులకు ఆశీర్వాచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు సముద్రాల వేణుగోపాల చార్యులు, శ్రీనివాస చార్యులు, రామానుజంలతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ పెరిగిద్ద ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం గోదా రంగనాయకుల స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు.. పవిత్రమైన ధనుర్మాసం ని పురస్కరించుకొని ఈ నెల రోజులుగా వైష్ణవ ఆలయాల్లో తిరుప్పావై వ్రత పూజలు కొనసాగుతుండగా చివరి రోజున గోదా కళ్యాణం చేయడం ఆనవాయితీ . ఇందులో భాగంగా సోమవారం పెరిగేదిద్ద ఆంజనేయ స్వామి ఆలయంలో చేరి ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల రామేశ్వర్ రెడ్డి విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో డైరెక్టర్ కత్తర్ల పోచమల్లు స్వరూప తదితరులు ఆధ్వర్యంలో గోదా కళ్యాణం నిర్వహించారు.. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో మెంగని చంద్రశేఖర్ రాధా, గుబ్బ సంతోష్ రేణుకా సాదుల సుగుణాకర్ గొట్టం మహేష్ కత్తర్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలో1990–91 ఎస్ఎస్సి బ్యాచ్ సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో అలనాటి జ్ఞాపకాలను నెమరువేస్తూ ఆనందంగా గడిపారు. 33 సంవత్సరాల తర్వాత చదువుకున్న పాఠశాలలో పూర్వ విద్యార్థులందరూ ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకొని ఒకరినొకరు పలకరించుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎంతోమంది ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని, వారు సాధించిన విజయాలను తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్ టీచర్ అప్పుడు చదువు నేర్పిన ఇంగ్లీష్ టీచర్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ, ఆధునిక కాలంలో ప్రస్తుతం ఉన్న విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. మీరు చదువుకున్న సమయంలో అందరికీ మానవ విలువలతో కూడిన సామాజిక స్పృహ ఉందని మీరు ఈ సమాజానికి ఆదర్శవంతంగా ఉంటూ మీ సేవ గ్రామానికి పాఠశాలకు అవసరమని భవిష్యత్తు విద్యార్థులకు మీరు స్ఫూర్తిగా ఉండాలన్నారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఈగ దామోదర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు వ్యక్తిగత అభివృద్ధి తోపాటు ల్యాబర్తి గ్రామ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఒక్కొక్కరు మీ బ్యాచ్ వారంతా వివిధ రంగాలల్లో స్థిరపడ్డందుకు చాలా సంతోషం అన్నారు. మీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని మీ పిల్లలు కూడా భావితరాలకు ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలన్నారు. ఎన్ని సంవత్సరాలైనా కూడా మమ్ములను గుర్తుంచుకొని పిలిచి మాకు సన్మానించడం మా అదృష్టంగా భావిస్తున్నాను రాబోయే కాలంలో మీకు ఎలాంటి సలహాలు అయినా సూచనలైన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ టీచర్ రాజమణి మేడం , తెలుగు టీచర్ ఆరూరి సూర్యం , సైన్స్ టీచర్ దమ్మన్నపేట యాకయ్య , ల్యా బర్తి టీచర్ హరిలాల్ 199091 ఎస్ఎస్సి బ్యాచ్ కి సంబంధించిన విద్యార్థులందరూ వారి కుటుంబ సభ్యులతో పాల్గొని అప్పటి తీపి గుర్తులకు గుర్తింపుగా నాటి ఎస్ఎస్సి పాస్ ఫోటోను ఫ్రేమ్ చేయించి బహుకరించుకున్నారు. అదే క్రమంలో పూర్వ విద్యార్థులు వారి భార్యాభర్తలతో కలిసి వినూతనంగా పెళ్లయిన రోజులు గుర్తుచేసుకొని పూల దండలు మార్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతం చేశారు. ఈ బ్యాచ్ పూర్వ విద్యార్థి ప్రస్తుత కాకతీయ యూనివర్సిటీ చరిత్ర టూరిజం శాఖ అసిస్టెంట్ ప్రొఫసర్ డాక్టర్ ఆకులపల్లి కుమార్ స్వామి తెలియజేశారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా రాంషెట్టి మనోజ్

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల బిజేపీ అధ్యక్షునిగా రాంషెట్టి మనోజ్ ఎన్నికయ్యారు.బిజేపి పార్టీ జిల్లా ఎన్నికల అధికారి అన్నయ్యగారి భూమన్న,పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు చందపట్ల సునీల్ రెడ్డి సోమవారం ప్రకటించారు.ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం మేరకు తాను చేసిన సేవలను గుర్తించిన నాయకులు మండల అధ్యక్షునిగా ఎంపిక చేసారని అన్నారు.పార్టీని మండలంలో విస్తరింపజేసి కేద్రంలోని మోదీ ప్రభ/త్వం చేస్తున్న సేవలు,అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేసానని,విద్యార్థి దశనుండి అఖిల భారత్ విద్యార్థి పరిషత్‌లో మండల జిలాల స్థాయిలో చురుకుగా పని చేసానని పని చేసే వారికి గుర్తింపు ఉంటుందని నేడు రుజువైదని అభిప్రాయపడ్డారు.పార్టీ కోసం నిరంతరం నిస్వార్థంగా కష్టపడడాన్నిదుర్తించిన జిల్లా రాష్ట్ర నాయకత్వం మండల అధ్యక్షునిగా నియమించి అవకాశం కల్పించారని అన్నారు.తనను నియమించిన రాష్ట్ర జిల్లా నాయకత్వానికి సహాకరించిన పెద్దలు బిజేపీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి,పెద్దపెల్లి జిల్లా ఎన్నకల అధికారి భూమయ్య,రాష్ట్ర నాయకుడుచల్ల నారాయణ రెడ్డి,మండల మాజీ అధ్యక్షుడు ఆకుల శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలిపారు.తనపై పార్టీ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని,పీర్ట అధివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## నిమ్న కులాలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** నిమ్న కులాలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని సమీకృత సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు గొట్టె రవి వర్మ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. కుల సంఘాలను విడగొట్టడమే దోరణి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని అన్నారు. ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వాలు లేవని ప్రకటనలో విమర్శించారు. 30 సంవత్సరాలుగా దళితులకు ఎలాంటి మేలు చేయలేదన్నారు. దళితులు 10శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అన్న మాట ఏమైందని అన్నారు. దీనిపై మేధావులు సంఘం నాయకులు, కళాకారులు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఏబిసిడి వర్గీకరణ అసెంబ్లీలో తీర్మాణం చేసి, పార్లమెంట్‌లో బిల్ పెట్టాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం కల్పించాలని అన్నారు. భూమిలేని నిరుపేదలకు మూడెకరాల భూమి ఇవ్వాలన్నారు. అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు.

## కాకర్లపల్లిలో ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు...

**ప్రజాపక్షం/మంథని:** సంక్రాంతి పండుగ సందర్భంగా మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లిబోనాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఒగ్గు కళాకారుల డోలు చప్పుళ్లతో మహిళలు బోనం ఎత్తుకుని పెద్దమ్మతల్లి ఆలయం చేరుకుని అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ ఉత్సవాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి దీవెనలతో మంథని ప్రజలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, నాయకులు పేరవేన లింగయ్య, ఆరెల్లి కిరణ్, కన్నెబోయిన కుమారస్వామి, ఓదెలు, రాజయ్య, గట్టయ్య, రాము, కిషన్, వెంకటేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా భోగి మంటలు...

**ప్రజాపక్షం/మంథని:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మొదటి రోజు బోగి పండుగ సందర్భంగా మంథని పట్టణ ప్రజలు బోగ మంటలు వేసుకుని ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. సోమవారం మంథని పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో బోగి మంటలు వేసుకున్నారు. పట్టణంలోని రాజీవ్‌నగర్ వాసులు ప్రధానకూడలిలో బోగి మంటలు వేసుకున్నారు. సంప్రదాయబద్దంగా జరుపుకునే బోగిమంటల్లో ఆవుపేడతో చేసిన పిడకలతో తయారు చేసిన దండలను చిన్నారులు బోగిమంటల్లో వేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.